కాల్వశ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి టౌన్ : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

పెద్దపల్లి టౌన్ : 16వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, నవంబర్4: పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 35వ వార్డులో కౌన్సిలర్ దేవనంది రమాదేవి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సయ్యద్ సోహెల్, దేవనంది నవీన్, విద్యాసాగర్, సంపత్, కుమార్, నాగరాజు, సాంబయ్య, సాయిరాజ్, రాజేశం ,రజిత, లలిత, భాగ్యలక్ష్మి, కళ్యాణి , రోషిణి పాల్గొన్నారు.25 వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు కుక్క కనకరాజు, రామంచి పురుషోత్తం, బొంకూర్ లక్ష్మణ్, బొంకూరు శ్రీనివాస్, పెరిక భానేష్, సతీష్ ,బొంకూర్ శ్రావణ్, కుక్క రాజమల్లు, కుక్క దేవయ్య, కుక్క జ్యోతి, కుక్క లీల, రాజేశ్వరి, సునీత, మానస, సుగుణమ్మ, బొంకూర్ లచ్చమ్మ ప్రచారం చేశారు.

పెద్దపల్లి టౌన్, నవంబర్ 4 : 16వ వార్డులో పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ప్రచారం చేశారు. పెద్దపల్లి తాగునీటి కష్టాలు తీర్చిన దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు జాపతి రాజు, దేవనంది నవీన్, పెద్దపల్లి సతీశ్, శ్రావణి, కళావతి, మల్లేశ్వరీ, పోలం సుధ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. బండారి కుంట, రాంసింగ్ ఇంటి ఏరియాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇక్కడ 20వ వార్డు కౌన్సిలర్ రెవెల్లి స్వామి, నాయకులు పిట్ట చంద్రయ్య, నలిగేటి కొమురన్న, గాండ్ల చంద్రమౌళి, ట్యాంక్ జయదేవ్, అనిల్, గడిగోప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 11వ వార్డు రంగంపల్లి, శివాజీనగర్ ఏరియాల్లో కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ నాయకులు వైద శ్రీనివాస్, పెర్క కనకయ్య, ఎండీ మహ్మద్, వేముల కనకయ్య, పూదరి అనిల్, వేముల రంజిత్, కందుకూరి అనిల్, శేఖర్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎలిగేడు, నవంబర్ 4: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి కోరారు. ఎలిగేడులో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. పలువురు యువతులు శ్రీశ్రీనగర్ (బీసీ)కాలనీ, హనుమాన్‌నగర్, అంబేద్కర్‌నగర్, లలితపల్లి (యాదవనగర్) తదితర చోట్ల బీఆర్ఎస్‌కు ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంచారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం

సుల్తానాబాద్ రూరల్,నవంబర్ 4: మండలంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. చిన్నకల్వలలో సర్పంచ్ ఏరుకొండ రమేశ్‌గౌడ్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భూమయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవి, కుమార్‌గౌడ్, నారాయణ, రాజమౌళి, సాయికుమార్, అనిల్, రాము, హరిశ్, మొండయ్య, అంజయ్య, రాజేశం, రాకేశ్‌లతో పాటు ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, నవంబర్ 4 : కీచులాటపల్లి, బాలరాజ్‌పల్లిలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఎన్నికల ప్రచారం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, సర్పంచ్ కొత్త శకుంతల, ఉప సర్పంచ్ రేశవేని వనిత, నాయకులు కొత్త రవీందర్, మెండె ఓదెలు, పడాల తిరుపతి, మెండె తిరుపతి, కొమ్మ స్వామి, కన్నం రమేశ్, చొప్పరి శేఖర్, గంగిపెల్లి శ్రీనివాస్, తాజొద్దీన్, ర్యాకం భాస్కర్, మల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 4: కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, ఉప సర్పంచ్ కరుణాకర్‌రావు, ఎంపీటీసీ మాదాసి సువర్ణ రాంచంద్రం, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకులు సుముఖం మల్లారెడ్డి, నూనేటి కుమార్, ఈర్ల శ్రీనివాస్, సారంగపాణి, బర్ల తిరుపతి, రానవేన మానస, జాలిగం రఘు, బండారి స్వరూప,. పోచంపల్లి లక్ష్మి , అనుమ కుమార్, చొప్పరి రజిత, నిమ్మల స్వరూప , దుస్స పద్మ, పెద్ద సంఖ్యలో మహిళలు సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే...

పెద్దపల్లి రూరల్, నవంబర్ 4: కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే అవుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలతారెడ్డి అన్నారు. మండలంలోని పాలితం, పుట్టపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తకు ఓటు వేసి పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ కారం పద్మరవీందర్, దేవి లక్ష్మి, ఎల్లయ్య, జనగామ లక్ష్మి–రాజేశం, మాజీ ఎంపీటీసీ గంగాధరి బాబు, ఠాకూర్ కార్తీక్ సింగ్, ఠాకూర్ దేవేందర్ సింగ్, బొల్లం వెంకటేశ్, మేకల అజయ్, అడ్వాల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

జూలపల్లి : ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న రఘువీర్ సింగ్

పెద్దపల్లి రూరల్ : కూలీలకు మ్యానిఫెస్టో ను వివరిస్తున్న దాసరి పుష్పలతారెడ్డి

సుల్తానాబాద్ రూరల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేత్రదాత కుటుంబానికి అభినందన

ఓదెల, నవంబర్ 4: భీమరిపల్లి గ్రామంలో ఇటీవల పచ్చిక రవీందర్‌రెడ్డి మృతి చెందగా నేత్రాలను కుటుంబీకులు దానం చేశారు. శనివారం దశ దిన కర్మ చేయగా, సదాశయ ఫౌండేషన్ బాధ్యులు సంస్మరణ సభ నిర్వహించారు. నేత్రదానంపై అవగాహన కల్పించారు. బాధిత కుటుంబాన్ని అభినందించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు భీష్మాచారి, కాల్వశ్రీరాంపూర్ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు క్యాతం మల్లేశం, సంతోష్, నిఖిల్, అల్లం సతీష్, రాంరెడ్డి, కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే గుర్తింపు

- ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు
- జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

సుల్తానాబాద్, నవంబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నదని, క్రీడల్లో రాణిస్తే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు అన్నారు. సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–13, 15, 17 విభాగాల్లో బాలబాలికలకు జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించి క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించే వారికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా టెబుల్ టేన్నీస్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కొడం అజయ్, బోల్లి సత్యనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్, ప్రిన్సిపాల్ మాటేటి కబుష్ణప్రియ, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి డి. రమేష్, సీనియర్ క్రీడాకారుడు గాజుల రాజమల్లు, మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్, కొదాటి రాజకొమురయ్య, పిఈటీలు ఇక్బాల్, శివ, ఆసియా, శేఖర్, సరిత, నవీన్ పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు తదితరులున్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న భానుప్రసాదరావు

గీత కార్మికుడి మృతి

ఓదెల, నవంబర్ 4: భీమరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు రంగు రాజమల్లు (59) శనివారం తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాజయ్య శనివారం ఉదయం తాటిచెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పడ్డాడు. ఈ ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతంలో ఎవరూ లేరు. మధ్యాహ్నం వేళ రైతు పొలం చేసేందుకు వెళ్లగా, అక్కడ రాజమల్లు మృతి చెంది కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తాటిచెట్టు ఎక్కే క్రమంలో జారీ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు భావిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పొత్కపల్లి పోలీసులు పరిశీలించారు. ఘటన జరిగిన తీరును పరిశీలించారు. మృతుడికి భార్య భారతమ్మ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వ సాయం అందించి ఆదుకోవాలని గౌడ సంఘ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, రాపర్తి మల్లేశంగౌడ్ కోరారు.